జిల్లా విద్యాశాఖాదికారి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి కార్యవర్తనలు
ప్రస్తుతం. శ్రీ మువ్వా రామలింగం, యం.,ఏ., బి.ఇ.డి.,

ఆర్.సి.నెం: Spl/2016-17 తేది:13.10.2016

విషయము:- విద్యాశాఖ - నిరంతర సమగ్రమూల్యాంకనము - 2016-17 - సంగ్రహణాత్మకమూల్యాంకనము-1 -5% జవాబుపత్రములు పరిశీలన - మండల స్థాయి వాలిడేషన్ టీమ్స్ నియామకము - గురించి.

సూచిక:-
1. Announcement of Hon'ble Chief Minister of Andhra Pradesh in public meetings.
2. GO.MS. No. 82 School Education (Prog-II) Dept., 29.10.2015 of Govt. of A.P.
3. GO.MS. No. 12 School Education (Prog-II) Dept., 25.02.2016 of Govt. of A.P.
4. GO.MS. No. 20 School Education (Prog-II) Dept., 28.03.2016 of Govt. of A.P.
5. GO.MS. No. 41 School Education (Prog-II) Dept., 07.06.2016 of Govt. of A.P.
6. GO.MS. No. 105 School Education (Prog-II) Dept., 20.09.2016 of Govt. of A.P.
7. Procs. Rc.No.3/B/C&T/SCERT/2016, dated. 16.07.2016
8. Procs. Rc.No.3/B/C&T/SCERT/2016, dated. 28.09.2016

*****

జిల్లాలోని ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమేమనగా SCERT, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు వారి ఉత్తర్వులు Rc.No.3/B/C&T/SCERT/2016 తేది. 28.09.2016 అనుసరించి ఈ క్రింది సూచనలు పాటించి మండల స్థాయిలో సమగ్రమూల్యాంకనము జవాబుపత్రములు 5% వాలిడేషన్ ప్రక్రియను పూర్తిచేయవలసినదిగా ఆదేశించడమైనది.

1. మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలోని అన్ని తరగతుల అన్ని సబ్జక్టుల, తెలుగు మరియు ఇంగ్లీషు మీడియముల జవాబుపత్రములు 5% పరిశీలనచేయవలెను. అందచేయబడిన ఫార్మాట్‌లో పరిశీలనాంశములు నమోదుచేసి మండల విద్యాశాఖాధికారికి అందచేయవలెను.
2. మండలములోని ఉన్నత పాఠశాలల నుండి మరియు ప్రైవేట్ పాఠశాలలోని క్వాలిఫైడ్ మరియు అనుభవంగలిగిన ఉపాధ్యాయులతో మండలస్థాయిలో 7 మంది సభ్యులతో 2 టీమ్స్ ఏర్పాటుచేసికొనవలెను.
3. మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలలోని 6,7 మరియు 8 తరగతుల జవాబు పత్రములు కూడా వెరిఫికేషన్ చేయవలెను.

4. వాలిడేషన్ టీమ్‌లోని ప్రతి సబ్జక్టు ఉపాధ్యాయుడు 6 నుండి 10వ తరగతి వరకు, అన్ని జవాబుపత్రములను రోజుకు 40 తగ్గకుండా పరిశీలించి 17.10.2016 తేదిన ఈ ప్రక్రియను పూర్తిచేయవలెను.
5. మండలస్థాయి కమిటీలు, సంబందిత ప్రధానోపాధ్యాయులకు పరిశీలనాంశములను పంపవలెను మరియు సమగ్ర నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి అందచేయవలెను.
6. ఈ కార్యక్రమమునకు, మండల విద్యాశాఖాధికారి "నోడల్ ఆఫీసర్" గా మండలంలోని CCE మానిటరింగ్ కమిటీలోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు "అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్"గా వ్యవహరించవలెను. ఉప విద్యాశాఖాధికారులు డివిజన్‌లో మొత్తం మండలాలను పర్యవేక్షణచేయవలెను.
7. ఈ కార్యక్రమములో పాల్గొను సబ్జెక్టు ఉపాధ్యాయలకు రోజుకు రూ.200/- గౌరవ భృతి మరియు రూ.30/- కన్వేయన్స్ చొప్పున చెల్లించబడును.
8. మండలంలో ఉన్నత పాఠశాలలకు మరియు ప్రాథమికోన్నత పాఠశాలలకు కలిపి 16 పాఠశాలలవరకు రెండు టీములను, టీములో 7 మంది సభ్యులతో మండల విద్యాశాఖాధికారి ఏర్పాటుచేసికొనవలెను.
9. నెల్లూరు, గూడూరు, కావలి అర్బన్ మండలములలో 8 పాఠశాలలకు ఒక వాలిడేషన్ టీమ్ చొప్పున నియమించుకొనవచ్చును. స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలను పరిశీలనా కేంద్రాలుగా వినియోగించుకోవచ్చును.
10. టీమ్-1 లో ఉపాధ్యాయుల పాఠశాలల జవాబుపత్రములు టీమ్-2 ఉపాధ్యాయులచేత, టీమ్-2 లోని ఉపాధ్యాయుల పాఠశాలల జవాబుపత్రములు టీమ్-1 ఉపాధ్యాయులచేత పరిశీలన చేయించవలెను.
11. ప్రాథమికోన్నత పాఠశాలలలోని 6,7 మరియు 8 తరగతుల జవాబుపత్రములను సంబంధిత CRP లచే తెప్పించు కొనవలెను. ఉన్నతపాఠశాలల ప్రదానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుని ఈ కార్యక్రమమునకు డిప్యూట్ చేయవలెను.
12. మండలంలని మొత్తం పాఠశాలలను 17.10.2016 తేదీ F.N. మరియు A.N. కు విభజించి, రెండు టీములకు సమంగా పంపిణీచేసి అదేరోజు అన్ని పాఠశాలల పరిశీలన పూర్తిచేయవలెను.
13. పరిశీనాంశములు తేదీ.18.10.2016 న మండల విద్యాశాఖాధికారులు, ఉపవిద్యాశాఖాధికారుల ద్వారా సమగ్ర నివేదికను జిల్లా విద్యాశాఖాధికారిగారికి తప్పనిసరిగా అందచేయవలెనని ఆదేశించడమైనది.

జిల్లా విద్యాశాఖాధికారి,
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

టు

ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయుల వారికి